# భద్రాద్రి ఖ్యాతిని అయోధ్యల తీర్చిదిద్దుతా

**హరిచంద్ర నాయక్...**



భద్రాద్రి కొత్తగూడెం. జిల్లా రిపోర్టర్-కొమ్ము శ్రీనివాసరావు, డిసెంబర్ 7 (శుభోదయం న్యూస్):

దక్షిణ భారతదేశంలో రెండవ తిరుపతిగా పేరు ప్రఖ్యాతలు గాంచిన భద్రాచలం పట్టణ ఖ్యాతిని మరో అయోధ్యలా తీర్చిదిద్దుతానని. కూటమి తరపున పోటీ చేస్తున్న. బి.జె.పి. సర్పంచ్ అభ్యర్థి బాణావత్.హరిచంద్ర నాయక్ .పట్టణ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈరోజు జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. దేశం నలుమూలల నుండి భద్రాద్రి సీతారాముల దైవదర్శనానికి వచ్చే భక్తులందరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా. పట్టణ కోరిక మేరకు సుందరంగా మరో అయోధ్యలో తీర్చిదిద్దుతానని ఆయన చెప్పారు. ప్రతినెల తనకు వచ్చే గౌరవ వేతనాన్ని కూడా గ్రామపంచాయతీ అభివృద్ధికి ఖర్చు చేస్తానని. వారంలో ఒకరోజు గ్రీవెన్స్ డే గా ప్రకటించి ఆరోజు కార్యాలయంలోనే సిబ్బందితో సహా సత్వర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. పట్టణ ప్రజల సౌకర్యార్థం కూనవరం రోడ్డులో రెండవ సంత ఏర్పాటు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రధాన కూడలి సెంటర్ అయినా అంబేద్కర్ సెంటర్ నుండి ప్రతి కాలనీ మారుమూల ఇంటికి. సీ.సీ .రోడ్లు. కాలువలు. విద్యుత్ దీపాలు. ప్రతి ఇంటికి మంచినీటి సౌకర్యం ఉండేలా చర్యలు గైకొంటానని. చెంతని గోదావరి నది ఉన్న సామాన్యులకు ఇసుక రేటు అందుబాటులో లేదని. సామాన్య మధ్యతరగతి ప్రజలకు ఇసుక అందుబాటు ధరకు అందేలా స్వయంగా పర్యవేక్షిస్తానని ఆయన చెప్పారు. పుణ్యక్షేత్రమైన భద్రాచలం పట్టణ రోజు రోజుకి అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పట్టణంలో అవసరమైన ముఖ్య ప్రాంతాలను గుర్తించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయటం ద్వారా భద్రత పరమైన పోలీసు చర్యలకు సహాయ సహకారాలు అందిస్తానని. హరిచంద్ర నాయక్ వివరించారు. కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వాల సహాయ .సహకారాలతో మరిన్ని ఎక్కువ నిధులు రాబట్టి గ్రామపంచాయతీ అభివృద్ధి పరుస్తానని. పొగిడించిన కరకట్టపై. మార్నింగ్ వాక్ వెళ్లే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చేసి అట్టి కరకట్టపై మినీ ట్యాంక్ ఏర్పాటు చేసి పట్టణ ప్రజల రుణం తీర్చుకుంటానని ఆయన స్పష్టం చేశారు.

# గోపా పెద్దపల్లి జిల్లా కమిటీ ఎన్నిక పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుగా మండ రమేష్ గౌడ్ ప్రధాన కార్యదర్శిగా బంధారపు యాదగిరి గౌడ్







గోదావరిఖని టౌన్, రిపోర్టర్- (శుభోదయం న్యూస్):

గౌడ్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ పెద్దపెల్లి జిల్లా సర్వసభ్య సమావేశం గోదావరిఖని లో విశ్వభారతి పాఠశాల సెమినార్ హాల్ లో జరిగినది. ఈ సమావేశంలో హాజరైన గోపా రాష్ట్ర నాయకులు ప్రసంగిస్తూ గౌడుల ఐక్యత కోసం ప్రతి ఒక్క గౌడ బిడ్డ కృషి చేయాలని గౌడ హాస్టల్స్ ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని అర్హత కలిగిన వారంతా గోపా లో అధిక సంఖ్యలో చేరి గోపా పటిష్టత కు కృషి చేయాలని అన్నారు.ఈ సందర్భంగా గోపా పెద్దపల్లి జిల్లా కమిటీని ఎన్నుకోవాలని తీర్మానం చేయగా ఆ ఎన్నిక ల్లో పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు గా మండ రమేష్ గౌడ్ ప్రధాన కార్యదర్శి గా బంధారపు యాదగిరి గౌడ్, కోశాధికారిగా కొక్కిస దేవేందర్ గౌడ్ ఉపాధ్యక్షులుగా వీరగోని శ్రీనివాస్ గౌడ్, అడ్డగుంట రాజేందర్ గౌడ్, బాలసాని స్వామి గౌడ్, మేడగొని రాజమౌళి గౌడ్,గాదర్ల కొమురయ్య గౌడ్,, పెరుమాళ్ళ శ్రీనివాస్ గౌడ్లను కార్య నిర్వాహక కార్యదర్శులు గా మాచిడి మహేందర్ గౌడ్ ముక్క రాజయ్య గౌడ్, దాసరి రఘు గౌడ్, సేకుర్తి శ్రీనివాస్ గౌడ్, మోత్కూరి నారాయణ గౌడ్లు కార్యనిర్వాహక కార్యదర్శిగా అంతటి చిరంజీవి గౌడ్ తిరుమల సురేందర్ గౌడ్, ఆరెల్లి కుమార్ గౌడ్ పరకాల దేవేందర్ గౌడ్,మల్యాల కరుణాకర్ గౌడ్, చెప్యాల రమ్యకృష్ణ గౌడ్లను, కార్యవర్గ సభ్యులు గాబైరగోని రవీందర్ గౌడ్, పైడిపల్లి అశోక్ గౌడ్, పూదరి దత్త గౌడ్, కెక్కెర్ల ప్రశాంత్ గౌడ్, మండ సంతోష్ కుమార్ గౌడ్, బంధారపు తిరుపతి గౌడ్ లను గౌరవ సలహాదారులుగా మెరుగు శంకర్ గౌడ్, బుర్ర జగదీశ్వర్ గౌడ్ లను ఎన్నుకోవడం జరిగింది.ఈ సమావేశంలో ఎన్నికల అధికారిగా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అమరగాని నర్సయ్య గౌడ్ పర్యవేక్షకులు గా రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు పెద్దపెల్లి జిల్లా గోపా ఇన్చార్జి బత్తిని సత్య నారాయణ గౌడ్, కోశాధికారి పరకాల మురళి గౌడ్, ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ చెక్కిళ్ల మధుసూదన్ గౌడ్, కళ్యాణ చక్రవర్తి గౌడ్ మాడు వి. సైదులు గౌడ్, బుర్ర జగదీశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రామగుండంలో రూపుదిద్దుకోబోతున్న అంబేద్కర్ పార్క్ పరిశీలన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్





గోదావరిఖని టౌన్, రిపోర్టర్- (శుభోదయం న్యూస్):

గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో చేపట్ట బోతున్న అంబేద్కర్ పార్క్ అభివ ృద్ధి పనులను ఆదివారం మధ్యాహ్నం రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అధికారులకు చూపించి, పూర్తి వివరాలు అధ్యయనం చేశారు.ఎమ్మెల్యే ఆర్ జి-1 ఏరియా జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ కి పార్క్ సుందరీ కరణ,అందాల అభివ ృద్ధి, ల్యాండ్‌స్కేప్, లైటింగ్, పాదదారులు వంటి కీలక పనులను త్వరితంగా ప్రారంభించి, పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. దాదాపు ?1 కోటి రూపాయల వ్యయంతో చేపట్టబోతున్న అంబేద్కర్ పార్క్ రాబోయే రోజుల్లో రామగుండం ప్రాంతంలో అత్యద్భుతంగా రూపు దిద్దుకోబోతోంది. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ రామ గుండం ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ అంబేద్కర్ పార్క్ రామగుండం ప్రజలకు ఒక అందమైన, ప్రశాంతమైన, సాంస్కృతిక వాతావరణాన్ని అందించేలా అద్భుతంగా రూపు దిద్దుకోబోతోంది. అన్నారు.ఈ కార్యక్రమంలో సింగరేణి శ్రీనన్న,నాయకులు దీటి బాలరాజు,మహంకాళి స్వామి ఎం.డీ. ముస్తఫా, కోదండ రామాలయం చైర్మన్ గట్ల రమేష్, జిల్లా అధికార ప్రతినిధి సన్నీ భాయ్, జిల్లా సోషల్ మీడియా నాయకులు ధూళికట్ట సతీష్, సింగరేణి ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లాల్ బజార్లో ఘనంగా డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్):

కంటోన్మెంట్ ఏడో వార్డు పరిధిలోని లాల్బజార్ చౌరస్తాలో డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ వెల్ఫేర్ సభ్యులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ... భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు దేశానికి వెలకట్ట లేనివాని కొనియాడారు. సమానత్వం న్యాయం కోసం అంబేద్కర్ పోరాడాడని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పి వై మల్లేష్ రావు, చైర్మన్ కే శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి డప్పుల శేఖర్, జాయింట్ సెక్రటరీ యు. రాజేందర్, ఆర్గనైజర్ సెక్రెటరీ ఆర్. సత్యం, ఎగ్జిక్యూటివ్ మెంబర్ జి శ్రీకాంత్



తదితరులు పాల్గొన్నారు.

## యువజన సంఘం యువకుల ఆర్థిక సహాయం

**ఆపదలో తోడుంటామంటున్న యువకులు**

పాపన్నపేట మండలం, రిపోర్టర్ ఎం రవీందర్ (శుభోదయం న్యూస్):



మండల పరిధిలోని రామతీర్థం గ్రామానికి చెందిన అంబేద్కర్ ఆదర్శ యువజన సంఘం యువకులు ఆదివారం గ్రామంలోని ఇరు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు. సంఘం వినోద-ప్రభాకర్ దంపతులు ఇటీవల మృతి చెందగా వారిద్దరూ చిన్నారులు దీపిక, అంజలి అనాధలయ్యారు. కాగా వారికి యువజన సంఘం తరపున రూ.4 వేలు అందించారు. అలాగే కుటుంబ పెద్దయిన ఎరుకల ఎల్లయ్య మృతి చెందగా వారి కుటుంబానికి రూ.3 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షుడు వెంకటేశం, ఉపాధ్యక్షుడు కృష్ణ, జనరల్ సెక్రటరీ ప్రసాద్, బాబు, సభ్యులు మచ్చేందర్, భాగయ్య, దశరథ్, శేఖర్, బన్నీ, భాను, శ్రీశైలం, సురేష్, అనిల్, శ్రీకాంత్, స్వామి,జాను తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

రామగుండం మండలం, రిపోర్టర్(శుభోదయం న్యూస్):



స్థానిక కోదండ రామాలయంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు మరియు సభ్యులు ఎమ్మెల్యేకి పూల దండ, శాలువా వేసి ఆత్మీయ సన్మానం నిర్వహించడంతో పాటు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి కమిటీ అధ్యక్షులు గుమ్మడి కుమార స్వామి, నాయకులు దీటి బాలరాజు, మహంకాళి స్వామి, ఎండీ ముస్తఫా,కోదండ రామాలయం చైర్మన్ గట్ల రమేష్, జిల్లా అధికార ప్రతినిధి సన్నీ భాయ్, జిల్లా సోషల్ మీడియా నాయకులు ధూళికట్ట సతీష్, రామగుండం పట్టణ అధ్యక్షులు ఈదునూరి హరి ప్రసాద్,ఎన్ ఎస్ యు ఐ రామగుండం అధ్యక్షులు దాసరి విజయ్, నాయకులు నేరెళ్ల రమేష్ గౌడ్, నాయకురాళ్లు సమ్మెట స్వప్న, తూమ్ పద్మ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.భక్తి, సేవ, సామూహిక శ్రద్ధతో అంగరంగ వైభవంగా జరిగిన ఈ కార్యక్రమం స్థానిక ప్రజల్లో ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింతగా పండించింది.

## మార్కండేయ కాలనీలో స్వీట్ హౌజ్ ను ప్రారంభించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

రామగుండము మండలం, రిపోర్టర్(శుభోదయం న్యూస్):



స్థానిక మార్కండేయ కాలనీ లోని ప్రధాన రహదారి ప్రక్కన నూతనంగా ఏర్పాటు చేసిన కాశ్మీర్ స్వీట్ హౌజ్ ను ఆదివారం ఉదయం రామ గుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ రిబ్బన్ కట్ చేసి, ప్రారంభించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఎమ్మెల్యే గారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## జ్యోతిర్లింగాల దేవాలయంలో ఘనంగా చండి హెూమ కార్యక్రమం

రామాయంపేట(శుభోదయం న్యూస్):



మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని పాండ చెరువు కట్ట పైన వెలసిన శ్రీ నాగులమ్మ సహిత ద్వాదశ జ్యోతిర్లింగాల దేవాలయం ఆలయ కమిటీ నిర్వాహకులు కోటి సత్యనారాయణ రావు మరియు ఆలయ ప్రధాన అర్చకులు చౌడి రవితేజ శర్మ పంతులు ఆధ్వర్యంలో ఆదివారం నాడు ఉదయం నుంచి శివునికి అభిషేకం చేసి అనంతరం చండి హెూమం మరియు సత్యానారాయణ స్వామి వ్రతం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.అంగరంగ వైభవంగా ఆ హరిహరాదుల అనుగ్రహంతో భక్తులు అధికంగా పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులను భారీ మేజార్టీ తో గెలిపించాలి ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

పాపన్నపేట మండలం, రిపోర్టర్ ఎం రవీందర్ (శుభోదయం న్యూస్):

సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు ప్రజలను కోరారు. ఆదివారం పాపన్నపేట మండల పరిధిలోని ఎల్లాపూర్, శానాయిపల్లి, పోడ్చన్ పల్లి తండా, నాగ్సాన్ పల్లి, శేరిపల్లి, కొడుపాక, గాజులగూడెం, ఎనికే పల్లి, సీతానగరం, బాచారం, అర్కెల, నార్సింగి తదితర గ్రామాలలో ఆయన పర్యటించి పార్టీ అభ్యర్థుల పక్షాన ప్రచారం నిర్వహించారు.ఎమ్మెల్యే రోహిత్ మాట్లాడుతూ, గత పాలకులు మెదక్ నియోజకవర్గ అభివృద్ధిని విస్మరించారని, అయితే ప్రస్తుత ప్రభుత్వం రెండు సంవత్సరాల్లోనే కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. రైతుల కోసం రుణమాఫీ, రైతు భరోసా వంటి పథకాలు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఇళ్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. అలాగే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డులు లేని కుటుంబాలకు కొత్త కార్డుల జారీ, ఆరు గ్యారంటీలను దశలవారీగా అమలు చేస్తున్నట్లు వివరించారు. నియోజకవర్గానికి అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. ప్రజలను కుటుంబ సభ్యులుగా భావించి వారి సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాలకు చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే రోహిత్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోవింద్ నాయక్, పార్టీ సీనియర్ నాయకులు ప్రశాంత్ రెడ్డి, భూమయ్య, నర్సింలు, భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు తమ పోరాటం ఆగదు




**ఇంద్ర పార్క్ లో జరిగే ధర్నాకు 2వ వార్డు నుండి తరలి వెళ్లిన బిజెపి శ్రేణులు**
**2వ వార్డు అధ్యక్షుడు మందుల శ్రావణ్**

తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్):

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పభుత్వం మేనిఫెస్టో లో ఇచ్చిన 420 హామీలు మరియు 6 గ్యారెంటీలు అమలు చేయకుండా రెండేళ్లుగా ప్రజలను మోసం చేస్తుందని, బిజెపి పార్టీ 2వ వార్డు అధ్యక్షుడు మందుల శ్రావణ్ తెలంగాణ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. బిజెపి పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ఆదేశాల మేరకు ఇంద్ర పార్క్ లోని మహా ధర్నాకు రెండవ వార్డు నుండి మందుల శ్రావణ్ ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో బిజెపి పార్టీ శ్రేణులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మందుల శ్రావణ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు తమ పోరాటం ఆగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి సీనియర్ నాయకులు మహేందర్ సింగ్, రామాంజనేయులు, మమత, 2వ వార్డు ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, మల్లేష్, శివ, పరశురామ్, గోపి, శ్రీనివాస్, వర్ష, ఇర్ఫాన్, తదితరులు పాల్గొన్నారు.

# ఓల్డ్ బోయిన్‌పల్లిలో దుప్పట్లు, బియ్యం పంపిణీ




**కింగ్ ఆఫ్ కింగ్ మినిస్ట్రీ సేవలు అభినందనీయం కార్పొరేటర్ ముద్దం**
**15 ఏళ్లుగా పేదలకు అండగా కింగ్ ఆఫ్ కింగ్ మినిస్ట్రీ సేవలు**

తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్):

ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లో ఆదివారం సేవా కార్యక్రమాలు నిర్వహించబడాయి. హస్మత్‌పేట మోడల్ మార్కెట్ సమీపంలో కింగ్ ఆఫ్ కింగ్ మినిస్ట్రీ అధ్యక్షుడు డాక్టర్ అందె సుధాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుప్పట్లు, రగ్గులు, బియ్యం పంపిణీ కార్యక్రమానికి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు అనంతరం కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని పేర్కొన్నారు. గత 15 ఏళ్లుగా కింగ్ ఆఫ్ కింగ్ మినిస్ట్రీ పేద, నిరుపేదలకు అందిస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని తెలిపారు. లెప్రసీ రోగులు, వృద్ధులు, అంధులు, అనాథలకు ప్రతి సంవత్సరం దుప్పట్లు, బియ్యం పంపిణీ చేయడంతో పాటు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఏడాది పొడవునా ఉచిత వైద్య సేవలు అందించడం ఎంతో గొప్ప పని అని ప్రశంసించారు. ఇటువంటి సేవా కార్యక్రమాల్లో తాము కూడా పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. కింగ్ ఆఫ్ కింగ్ మినిస్ట్రీ అధ్యక్షుడు డాక్టర్ అందె సుధాకర్ మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అన్న మహత్తర భావంతో గత 15 ఏళ్లుగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. మదర్ థెరిసా స్ఫూర్తితో 200 మంది పేద ప్రజలకు సహాయం అందించడానికి మినిస్ట్రీ ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు నారాయణగౌడ్, బాస్కర్, ఫస్టర్లు గొంగొళ్ల సునీల్, కనకం అశోక్, ప్రభు కుమార్, అలాగే కింగ్ ఆఫ్ కింగ్ మినిస్ట్రీ సభ్యులు సంజీష్, సురేష్, మనీష్, ప్రేమ్ కుమార్, మహేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కొండాపురం గ్రామంలో పవన్ కుమార్ నీ భారీ మెజారిటీతో గెలిపించగలరని కోరిన బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

గద్వాల్ జిల్లా, ప్రతినిధి -రమేష్ (శుభోదయం న్యూస్) :

కేటి దొడ్డి మండల పరిధిలోని కొండాపురం గ్రామంలో గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఆదివారం తాను బలపరిచిన సర్పంచి అభ్యర్థి ఎస్ పవన్ కుమార్ మద్దతుగా ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ : గ్రామాలలో ఎలాంటి భేదాలు లేకుండా గా అందరూ కలిసి కట్టుగా బలపరిచిన అభ్యర్థి పవన్ కుమార్ కి అందరూ సపోర్ట్ గా ఉండి గెలిపించుకోవాలని అన్నారు అదే విదంగా అందరూ కూడా గ్రామంలో కలిసి ప్రచారం నిర్వహించాలని సూచించారు బలపరిచిన అభ్యర్థి నీ గెలిపించుకుంటే గ్రామం అభివృద్ధి అవుతుంది అని అన్నారు గ్రామం లో బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పవన్ కుమార్ కత్తెర గుర్తుకు మీ అమూల్యమైన ఓటును నెల 11-12-2025 నాడు ఓటు వేసి వేయించి అత్యధికమైన భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు.....



## కొండాపురం ప్రచారంలో భారీ జనం

గద్వాల్ జిల్లా, ప్రతినిధి -రమేష్(శుభోదయం న్యూస్):



జోగులాంబ గద్వాల్ నియోజకవర్గంలోని కేటీదొడ్డి మండలం కొండాపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఎల్ భీమ్ రెడ్డి ఆదివారం చేపట్టిన ప్రచారంలో భారీగా జనం పాల్గొన్నారు. చాలా మంది ప్రచారానికి రావడంతో మండల వాసులు ఆశ్చర్యానికి లోనయ్యారు. మరికొద్ది రోజుల్లో ఎన్నిక జరగనున్న నేపథ్యంలో, ఎవరు గెలుస్తారోనని గ్రామస్థులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. ఇదే జనం ఓట్లు వేస్తే భీమ్ రెడ్డి గెలుపు ఖాయమని విశ్లేషకులు అంటున్నారు!!!

## అక్కన్నపేటలో బీజేపీ బలపరచిన అభ్యర్థి యాదగిరి ముమ్మర ప్రచారం

రామాయంపేట(శుభోదయం న్యూస్):



మెదక్ జిల్లా రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామంలో బీజేపీ అభ్యర్థిగా బలపరచిన బక్కయ్యగారి యాదగిరి ఆదివారం నాడు ఇంటింటా ముమ్మర ప్రచారం నిర్వహించారు.గ్రామంలోని ప్రతి వీధిని సందర్శిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకొని పార్టీ పతాకం కింద అభివృద్ధి సాధ్యమని తెలిపారు.ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ అక్కన్నపేట మొత్తానికి ఉపయోగపడే విధంగా మంచినీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరుస్తానన్నారు.గ్రామంలో అవసరమైన చోట్ల సీసీ రోడ్లు డ్రైనేజీ నిర్మాణం చేపడతానని హామీ ఇస్తున్నట్లు తెలిపారు.మహిళలకు వితంతు,వృద్ధాప్య పెన్షన్ల మంజూరుకు ప్రత్యేకంగా కృషి చేస్తానని పేర్కొన్నారు.స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మౌలిక వసతులను పెంపొందించడంపై ఆయన ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు పేర్కొన్నారు.విద్యార్థులకు మరుగుదొడ్లు,మూత్రశాలలు మినరల్ వాటర్ వంటి అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేస్తానని తెలిపారు.అదనంగా క్రీడా సామాగ్రి అందించి విద్యార్థుల ప్రతిభను వెలికితీసే విధంగా పని చేస్తానని పేర్కొన్నారు.గ్రామ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడం తన ధర్మమని తెలిపారు.అక్కన్నపేట అభివృద్ధి పథంలో ముందుకు నడిపే నాయకత్వం తనదేనని నమ్మకం వ్యక్తం చేస్తున్నానని పేర్కొన్నారు.తనను గ్రామ ప్రజలు"లేడీస్ పర్స్" గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు.ఈ ప్రచార కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల నివారణకు అటవీ అధికారులు అవగాహన కార్యక్రమం

రామాయంపేట(శుభోదయం న్యూస్):



మెదక్ జిల్లా రామాయంపేట మండలం ఝాన్సీలింగాపూర్ మరియు ఖాజాపూర్ గ్రామాల్లో ఉన్న గ్రామ ప్రజలకు ఆదివారం నాడు అటవీ శాఖ ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాల నివారణకు అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రామాయంపేట అటవీ శాఖ రేంజ్ అధికారి విద్యాసాగర్ మాట్లాడుతూ అటవీ ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాలు జంతువులు,మొక్కలకు ముప్పు కలిగిస్తాయని వీటిని నివారించడం అందరి సామూహిక బాధ్యతన్నారు.అటవీ ప్రాంతంలో ఎవరైనా అజాగ్రత్తగా సిగరెట్,బీడీలు వదిలేసినా లేదా చెత్త కాల్చడంలో మంటలు ఆర్పకపోతే నిప్పురవ్వలు గాలితో అడవుల్లో వ్యాపిస్తాయన్నారు.జిల్లా అటవీ శాఖ అధికారుల ఆదేశాల మేరకు అగ్ని ప్రమాదాల నివారణకు అటవీ బృందాలను ఏర్పాటు చేసి రేంజ్ పరిధిలో ఉన్న అటవీ ప్రాంతంలో అడవీ జంతువులను అటవీ సంపదను రక్షించే బాధ్యత మనందరిపై ఉందని అన్ని గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు.ఇలాంటి మంటలు కనిపించిన వెంటనే ప్రజలు అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇస్తే తక్షణమే తాము స్పందించి అటవీ అధికారుల పర్యవేక్షణ ద్వారా ప్రమాదాలను అరికడతామన్నారు.ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్లు మహేష్ గౌడ్ ప్రసాద్ గౌడ్ వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు ఆశీర్వాదం

అనంతగిరి(శుభోదయం న్యూస్):



అనంతగిరి మండల పరిధిలోని వాయిలసింగవరం గ్రామంలో ఈ రోజు న సాగర్ల వీరబాబు త్రివేణి లకుమారులైన చిరంజీవులు విజయ్ క ృష? యశ్వంత్ ల పంచె కట్టు వేడుకలలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గద్దె రామారావు కొల్లుసుబ్బారావు గ్రామ మత్య సహకార సంఘం అధ్యక్షుడు కంటు నాగార్జున మాజీ అధ్యక్షుడు కంటు చిన్న నాగేశ్వరరావు గద్దె మురళి చాగంటి గోపి సిరాపురపు శ్రీకాంత్ తదితరులు పాల్గొని చిరంజీవులను ఆశీర్వదించడం జరిగింది.

